https://srivaddipartipadmakar.org/

శ్రీ మహాగణాధిపతయే నమః                శ్రీ గురుభ్యోనమః                శ్రీ మహాసరస్వత్యై నమః







## శ్రీ ప్రణవపీఠాధీశులు, అభినవశుక,

## ప్రవచననిధి, త్రిభాషామహాసహస్రావధాని

# బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవులు

భాగవతం దశమస్కంధం అఘాసుర వృత్తాంతం నుండి అందించిన

# బ్రహ్మకృత శ్రీ కృష్ణస్తుతి

ఫలశ్రుతి: వేదవ్యాసకృతమైన శ్రీమద్భాగవతంలో బ్రహ్మదేవుడు శ్రీకృష్ణుని చేసిన స్తుతిలో ఈ 3 శ్లోకాలు చదివినా, విన్నా వారికి పునర్జన్మ ఉండదు. అత్యంత శక్తిమంతమైన ఈ శ్లోకాలు వీలున్నప్పుడల్లా వినడం వలన ఖచ్చితంగా వైకుంఠవాసం లభిస్తుంది.

అద్భుతమైన ఈ దివ్యశ్లోకాలు ఆ పరమాత్ముని యొక్క త్రిగుణాలకి అతీతమైన శ్లోకాలు. శ్రీకృష్ణావతారలక్ష్యాన్ని చెప్పే శ్లోకాలు. నీలమేఘచ్ఛాయాశరీరుడై, బంగారురంగులో పసుపుపచ్చని వస్త్రం కట్టుకొని ఉన్నవాడై, చెవులకు గురువిందపూసలతో కుండలాలను ధరించిన, ఒత్తైన జుట్టుముడిలో పింఛం పెట్టుకొని, అందమైన ముఖంతో బాలకృష్ణుడు మెరిసిపోతున్నాడు. వెదురు కఱ్ఱను, కొమ్ముబూర, వేణువును ధరించి, అడవిపూలను మెడలో దండలా వేసుకొని, చేతిలో పెరుగన్నపు ముద్దను, వేళ్ళ మధ్యలో ఊరగాయలను పెట్టుకుని, మృదువైన పాదపద్మములతో ఉన్న ఆ నందకిశోరునికి బ్రహ్మ నమస్కరించాడు.

ఇందులో 3 శ్లోకాలలో నారాయణబీజంలో నకారం, మకారం, ఓంకారం అనే బీజములను ఇమడ్చడం వలన “ఓం నమో నారాయణాయ” అనే అష్టాక్షరీ మంత్రము, గోవిందమంత్రము, కృష్ణమంత్రము ఉన్నాయి. అందుకే భక్తిశ్రద్ధలతో ఇది విన్నవారు, పారాయణం చేసినవారు, వ్రాసినవారు, చదివినవారు తప్పక ఈ జన్మలో లేదా రాబోయే జన్మలో మోక్షం పొందుతారు. భక్తిమార్గమే ముక్తిని ఇచ్చే సాధనమని, సాక్షాత్ బ్రహ్మ శ్రీకృష్ణుని స్తుతిస్తూ చెప్పాడు.

బ్రహ్మోవాచ

1. నౌమీడ్య తేఽభ్రవపుషే తడిదమ్బరాయ
గుంజావతంసపరిపింఛలసన్ముఖాయ |
వన్యస్రజే కబళవేత్రవిషాణవేణు
లక్ష్మశ్రియే మృదుపదే పశుపాఙ్గజాయ ||

2. జ్ఞానే ప్రయాసముదపాస్య నమంత ఏవ
జీవన్తి సన్ముఖరితాం భవదీయవార్తామ్ |
స్థానే స్థితాః శ్రుతిగతాః తనువాఙ్మనోభిః
యే ప్రాయశోఽజితజితోఽప్యసితైస్త్రిలోక్యామ్ ||

3. అస్యాపి దేవ వపుషో మదనుగ్రహస్య
స్వేచ్ఛామయస్య న తు భూతమయస్య కోఽపి |
నేశే మహి త్వవసితుం మనసాఽన్తరేణ
సాక్షాత్తవైవ కిముతాత్మ సుఖానుభూతేః ||

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు                బలం గురోః ప్రవర్ధతాం                సమస్త లోకాః సుఖినో భవంతు

https://youtube.com/c/BrahmasriVaddipartiPadmakarOfficial